క్లుప్తంగా

'ట్రస్మా' కమిటీలో ఇద్దరికి చోటు




చల్లా నాగార్జున్‌రెడ్డి, కోడూరి అశోక్‌కుమార్

నెక్కొండ : మండల కేంద్రానికి చెందిన విద్యోదయ గురుకుల విద్యాలయం, స్నేహ ప్రగతి పాఠశాల కరస్పాండెంట్స్ చల్లా నాగార్జున్‌రెడ్డి, కోడూరి అశోక్‌కుమార్‌లు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర కమిటీలో కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ శనివారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని పిస్తా హౌస్ హోటల్‌లో జరిగిన ఎన్నికల్లో వీరిని ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

ఖానాపురం : మండలంలోని రాగంపేటకు చెందిన కుందనపెల్లి రమేశ్ 25 ఏళ్ల పాటు ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొంది గ్రామానికి చేరుకున్నాడు. దీంతో గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కన్నె రాజు ఆధ్వర్యంలో రమేశ్ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం రాజు మాట్లాడుతూ దేశానికి సేవ చేయడం గొప్ప వరమన్నారు. యువత దేశసేవ చేయడానికి ముందుండాలన్నారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

నెక్కొండ : తాటి చెట్టుపై నుంచి కింద పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని గుండ్రపల్లిలో శనివారం సాయంత్రం జరిగింది. తోటి గీత కార్మికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎం.మల్లయ్య రోజు మాదిరిగానే కల్లు గీసేందుకు గ్రామ సమీపంలోని తాటివనానికి వెళ్లాడు. కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి కిందపడడంతో గాయాలయ్యాయని పేర్కొన్నారు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించామన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



నర్సంపేట రూరల్ : మండలంలోని ఇటుకాలపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సోనబోయిన చేరాలు, బర్ల సాయిలు కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సొసైటీ చైర్మన్ దూపటి ఆనంద్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, సదానందం, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, శ్రీకాంత్, కుమారస్వామి, ఉన్నారు.

వర్ధన్నపేటలో మాజీ ఎమ్మెల్యే..

వర్ధన్నపేట: వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి అత్త జూలూరి సరోజన, 8వ వార్డు కౌన్సిలర్ కోదాటి లక్ష్మి-దేవేందర్ తల్లి కోదాటి కౌసల్యలు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

మాజీ సర్పంచ్ మృతి



కొమురమ్మ (ఫైల్)

సంగెం: మండలంలోని మొండ్రాయి గ్రామ మాజీ సర్పంచ్ పెండ్లి కొమురమ్మ (56) గుండెపోటుతో శనివారం మృతి చెందింది. కొమురమ్మ 2013-18 వరకు గ్రామ సర్పంచ్‌గా పనిచేసింది. ఆమె మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే....

మాజీ సర్పంచ్ కొమురమ్మ పార్థివదేహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళలర్పించారు. ఆయన వెంట ఏనుగుల రాకేష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నర్సంపేట రూరల్ : కడుపునొప్పి భరించలేక ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రాజుపేటలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. రాజుపేటకు చెందిన కరిమిండ్ల ప్రవీణ్ (33) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత ఏడాది నుంచి ప్రవీణ్ కడుపునొప్పితో బాధపడుతున్నాడు. అయితే ప్రవీణ్ కుటుంబ సభ్యులు ఇంటిముందు మాట్లాడుతుండగా ఒక్కసారిగా లేచి ఇంట్లోకి వెళ్లాడు. అయితే ప్రవీణ్ పడుకున్నాడని అలాగే ఉండిపోయారు. సాయంత్రం ఇంట్లోకి వెళ్లి చూడగానే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య సుష్మిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ ఎస్సై గూడ అరుణ్ మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలించా రు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అన్నారం షరీఫ్‌లో అనధికార వసూళ్లు

- హుండీల వద్ద బలవంతపు వసూలు
- ఇబ్బందులు పడుతున్న భక్తులు



దర్గాలో పూజ చేసిన కొబ్బరికాయలు, తాయత్తులు అమ్ముతున్న సిబ్బంది



హుండీల వద్ద అక్రమ వసూలు

పర్వతగిరి : హిందూ ముస్లింల ఆరాధ్యదైవమైన మండలంలోని అన్నారం షరీఫ్ దర్గాలో కొందరు తాయత్తులు, కొబ్బరికాయల పేర్లతో దోపిడీ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం తాయత్తులు, కొబ్బరికాయలకు ఇష్టపూర్వకంగా రూ.10 లేదా రూ.20 ఇస్తే తీసుకోవాల్సింది పోయి భక్తులను బెదిరించి తాయత్తులు, దర్గాలో పూజ చేసిన కొబ్బరికాయలపై రూ.100 బలవంతంగా వసూలు చేస్తున్నారు. వారానికి రెండు రోజులు ఆదివారం, శుక్రవారం భక్తులు అధికసంఖ్యలో దర్గాకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. మొక్కులు చెల్లించే క్రమంలో గుడిలోపల తాయత్తులు, కొబ్బరికాయలు పెట్టుకొని భక్తులను పీడిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చిన్న దర్గాల్లో వసూళ్ల కౌంటర్లు

ముఖ్యమైన యాకుబ్‌బాబా దర్గాతో పాటు పక్కనే గుంషావళి, బోలేషావళి, మహబూబియా దర్గాలు పూర్తిగా కొందరి చేతిలో ఉన్నాయి. అక్కడికి మొక్కుల కోసం వెళ్లే భక్తుల నుంచి హుండీలు ఏర్పాటు చేసి బలవంతంగా భక్తుల నుంచి డబ్బులు వేయించుకుంటున్నారు. కందూర్లు చేసి మొక్కులు చెల్లించే భక్తుల నుంచి యాటకు రూ.500, కోడికి రూ.200 ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తాయత్తులను బయట ఏర్పాటు చేయాలి



అన్నారం దర్గాకు వచ్చిన భక్తులకు మేలు జరగాలంటే దర్గా లోపల తాయత్తులు, కొబ్బరి కాయలను తొలగించి బయట కౌంటర్ ఏర్పాటు చేయాలి. అదే విధంగా చిన్న దర్గాల్లో హుండీలు తొలగించాలి. భక్తుల నుంచి వసూళ్లకు పాల్పడకుండా వక్ఫ్‌బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– పట్టాపురం ఏకాంతం భక్తుడు, వర్ధకొండ

చర్యలు చేపడతాం



భక్తుల నుంచి బలవంతంగా తాయత్తులు, కొబ్బరికాయల పేరుతో డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం. కొందరు ఏర్పాటు చేసుకున్న హుండీల వద్ద బలవంతపు వసూళ్లు చేయరాదు. అలాచేస్తే పై అధికారులతో మాట్లాడి హుండీలను తొలగించేందుకు చర్యలు చేపడతాం.

– రియాజ్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

సాక్షి, నెట్‌వర్క్ : స్వాతంత్ర సమరయోధుడిగా, రాజకీయ వేత్తగా, సంఘ సంస్కర్తగా, మాజీ ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి,రాయపర్తి, వర్ధన్నపేట మండల కేంద్రాల్లో, గ్రామాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో వారు పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దళిత ప్రజా సంఘాల జేఏసీ నేతలు



రాయపర్తిలో..



సంగెం : నివాళులర్పిస్తున్న నేతలు



నల్లబెల్లిలో..



పర్వతగిరిలో..



వర్ధన్నపేట : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



రాయపర్తి : సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి : అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో 40 మంది లబ్ధిదారులకు 1,85, 4000 విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్సంపేట : బాధిత కుటుంబాలకు చెన్నారావుపేట కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దన రమేష్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అమీనాబాద్‌కు చెందిన ఊరుగొండ లింగస్వామికి రూ.40వేలు, అర్ష నగేష్‌కు రూ.60వేలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు కాగా శనివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటలో కంచ విజయలక్ష్మికి రూ.27వేలు, గండు రాజుకు రూ.60వేలు మంజూరు కాగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు.

నెక్కొండ: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) పేదలకు ఆర్థికంగా ఆదుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం మండలంలోని రెడ్లవాడకు చెందిన లింగాల మహేశ్‌కు రూ. 14 వేలు, నెక్కొండకు చెందిన బట్టు శ్రీనివాస్‌కు రూ. 40 వేలు, టీకే తండాకు చెందిన మాలోతు శ్రీనివాస్‌కు రూ. 20 వేల చెక్కులను ఆయన అందించారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

వర్ధన్నపేట : వర్ధన్నపేట ఎక్సైజ్ పరిధిలోని పర్వతగిరి, రాయపర్తి మండలాల్లోని ఏనుగల్లు, నారాయణపురం, పన్యానాయక్ తండా, మైలారం గామాల్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నాటుసారా కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 30 లీటర్ల నాటుసారాతో పాటు 4 మొబైల్ ఫోన్లు, టీవీఎస్ ఎక్సెల్ బండిని స్వాధీనం చేసుకున్నారు. భూక్య మారు, మొద్దు సమ్మక్క, హేమ వరలక్ష్మి, కందికట్ల శ్రీనివాస్, బాదావత్ వీరన్న, భూక్య సరోజలపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. ఎస్సైలు సరిత, గంగాధర్, కానిస్టేబుల్ వేంకటేశ్ పాల్గొన్నారు.

ఐదుగురు గుడుంబా విక్రేతల అరెస్ట్

గీసుకొండ : మండలంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ కింద శనివారం దాడులు నిర్వహించినట్లు పరకాల ఎక్సైజ్ సీఐ పి.తాతాజీ తెలిపారు.ఎక్సైజ్ ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలో సిబ్బంది లక్ష్మణాచారి, విజయ్‌కుమార్‌లు దాడులు నిర్వహించి గీసుకొండకు చెందిన పోలెపాక సబిత, కోట స్రవంతి, ఎలుకుర్తికి చెందిన బొడిగె దేవేంద్ర, బొల్లు సాంబలక్ష్మి, మనుగొండకు చెందిన ఎంబాడి మల్లమ్మలు గుడుంబా విక్రయిస్తుండగా పట్టుకుని అరెస్టు చేశారన్నారు. వారి నుంచి 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు.

'ప్రయాణం' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

నర్సంపేట : ప్రముఖ కవులు, రచయితలు కాసుల రవికుమార్, మల్లవరపు ప్రభాకరరావు, డాక్టర్ నూకతోటి రవికుమార్, మేడిపల్లి అజయ్‌లు సంయుక్తంగా రాసిన 'ప్రయాణం' పుస్తకం శనివారం సోషల్ థింకర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ ఒంగోలులోని జానుడి లిటరరీ సెంటర్ నుంచి నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయం వరకు నిర్వహించబడిన సాహిత్య యాత్రలో తమకు ఎదురైన అనుభవాలు, వారు కలుసుకున్న వ్యక్తులు, వారు చూసిన ప్రదేశాలు, ముఖ్యంగా పాకాల, రామప్ప ప్రాంతాలు లీడ్ గ్రంథాలయం నిర్వహణ గురించి నలుగురు సృజనకారులు వారి వారి కోణాల్లో సృజించిన అద్భుతమైన పుస్తకమే 'ప్రయాణం' అన్నారు. పుస్తక రచయిత కాసుల రవికుమార్ మాట్లాడుతూ చదువులు, పుస్తకాలు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డప్ప, విజ్‌డమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జావేద్, నర్సంపేట సోషల్ థింకర్స్ పెండెం భాస్కర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

నెక్కొండ : అకాల వర్షానికి నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక మార్కెట్‌లోని రైతులతో వారు మాట్లాడి ఎంత మేరలో నష్టం వాటిల్లిందని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చిన మక్కలను ఎప్పటికప్పుడు వ్యాపారులతో కొనుగోలు చేయడంలో మార్కెట్ వర్గాలు విఫలమయ్యాయని వారు ఆరోపించారు. మండల వ్యాప్తంగా పంట నష్టంపై సర్వే చేసి రైతులకు పరిహారం అందేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్మ రమేశ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, రవి, యాకయ్య, శ్రీనివాస్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి,కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి



దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న వక్తలు

నర్సంపేట : పట్టణంలోని వరంగల్ రోడ్డులో సర్వే నంబర్ 813లో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి, కనీస సౌకర్యాలు కల్పించాలని అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య న్యూ జిల్లా బాధ్యుడు ఈర్ల పైడి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ ప్రతినిధి, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీబీడీపీఎస్ ప్రజా దండోరా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు అందె రవి, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎంఎస్‌పీ, డీబీడీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శనివారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నిలువ నీడలేని వందలాది మంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పాటు చేసుకొని నాలుగేళ్లు కావస్తుందన్నారు. దీక్షలో రాంజీస్వామి, మల్లయ్య, వేణు, సారమ్మ, సరోజన, స్వరూప, జయ, శారద, శ్రీకాంత్‌చారి, సుధాకర్, ఉప్పన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న లీగల్ కౌన్సిలర్ నూర్జాహాన్, కేస్ వర్కర్ తిరుమల

వర్ధన్నపేట : సఖి-వన్‌స్టాప్ సెంటర్ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సిలర్ నూర్జహాన్, కేస్ వర్కర్ తిరుమల అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లిలో ఉచిత మహిళ కుట్టు శిక్షణా కేంద్రంలో వీఓ సభ్యుల సమక్షంలో సఖి-వన్ స్టాప్ సెంటర్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి సెంటర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు చట్టాలను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. బాలికలు టోల్ ఫ్రీ నెంబర్ 181కు ఫోన్ చేయాలని సూచించారు.

సొంత మండలానికి సేవలందించడం అదృష్టం

రాయపర్తి : సొంత మండలానికి సేవలందించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని శివరామపురంలో సిరివెన్నెల కోలాటం బృందానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరెలు, డీజేసౌండ్ బాక్స్ పంపిణీని నిర్వహించారు. అనంతరం మండలంలోని కేశవాపురం, జింకురాంతండా, కొండూరు, సన్నూరు, కొత్తూరు, మైలారం తదితర గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి బియ్యం, ఆయిల్‌క్యాన్‌లను అందించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఫౌండేషన్ అధికారప్రతినిధి లేతాకుల రంగారెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, పార్టీ అధికారప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోరాటయోధుడు చంద్రారెడ్డి

- సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయకుడు మల్లారెడ్డి



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయకుడు మల్లారెడ్డి

దుగ్గొండి : ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడిన యోధుడు గంగాడి చంద్రారెడ్డి అని సీపీఎం సీనియర్ రాష్ట్ర నాయకుడు సారంపెల్లి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేటకు చెందిన మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి సంతాప సభ గ్రామపార్టీ కార్యదర్శి అక్కపెల్లి సుధాకర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ సీపీఎం పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించడంతో పాటు రెండుసార్లు సర్పంచ్‌గా పనిచేసి చంద్రారెడ్డి గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. మండల పార్టీ కార్యదర్శి బోళ్ల సాంబయ్య, జి ల్లా, మండల నాయకులు సమ్మయ్య, బాబు, కుమారస్వామి, స్వామి, శ్రీధర్, మధుకర్, ప్రశాంత్, భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.